## [illegible]

"చక్కెర స్టాకయి పోయింది సార్..."
..."అప్పుడేనా?"
"అవునుసార్, కానీ..."
"కానీ "
"మీ కోసం ఉంచాలెండీ, మామూలు ధరకంటే ఒక్క రూపాయెక్కువ"
"అంటే బ్లాకా?"
(సీను మారితే...)

"నువ్వేనా బాబూ, రమేషం"
"అవునుసార్"
"నీ సర్టిఫికేట్లన్నీ చూశాం...కానీ, ఈ ఉద్యోగం ఇంతకు ముందే ఫిలప్ అయిపోయింది."
"సార్!"
"బట్ డోంట్ వర్రీ, ఓ ఐదు వేలిస్తే, ఈ ఉద్యోగం నీదే"
"అంటే లంచమా?"

## బాబోయ్...బాబోయ్...

(సీను మారితే...)

"సార్! నా రోగం..."
"నయం చేస్తా, నయం చేస్తా, కానీ..."
"ఏమిటా? కానీ..."
"ఇది ప్రభుత్వాసుపత్రి, ట్రీట్‌మెంట్ బాగుండదు!"
"ఇంతకీ మీరు చెప్పేదేమిటి?"
"అబ్బే ఏముంది?... నా ప్రైవేట్ క్లినిక్ వుంది చూశావా?"
"వ్వలాభాలా?"
( ఇలా సీనులు మారుతూ ఉంటే...)

అది నాయనా! సంగతి
కాబట్టి...
ఇందు గలదందులేదన్న సందేహము వలదు. అన్యాయమెందెందు వెతికిన అందందే కలదు.
బ్రతుకోసమరం నాయనా, నీవో సైనికుడివి.
కాబట్టి...

— కందమూరి జనార్దన్

# అసలు రహస్యం



పట్టణ మహిళా సంఘ సమావేశానంతర బాతాఖానీ ప్రారంభమైంది.

అన్నపూర్ణమ్మగారొచ్చి "ఏమిటోయ్ ఉత్పలా! అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?" అంది.

ఆవిడతోనే చెప్పావ్! పాపం బాబాయిగారు పిన్నిగారి మొఖం చూసి ఎన్నాళ్ళయిందో. ఎంతసేపూ అటాఫీసూ, ఇటు క్లబ్బూ"—జలజ ఝూాడింపు.

"అబ్బో పెద్ద! నీ సంగతేమిటోయ్! ఫుల్ బాటిల్ వాటేస్కుని డబుల్ కాట్ కంటిల్లాయేగా మీవారు?"—అనుపమ అంటింపు.

"సరిసరి! నీ సంగతే చెప్పావ్! పాపం మీ డైరెక్టర్ గార్కి యింటిమీద ఎంత మోజో! ఎప్పుడూ ఔట్ డోర్లే!"—గిరిజ గూటింపు.

"చాల్లెండోయ్ మీ గోల! అర్థం లేకుండాను. అందరం ఒకే రైల్లో ప్రయాణం చేస్తున్నాంగానీ, ఉత్పల చెప్పినట్టు పార్వతికి తెలిసిన

## విశ్వనాథ పావనీశాస్త్రి

"అటు చూడండి, మన పని మనిషి పార్వతి! దాని వెనకాలే దాని మొగుడు! ఏదేం మంత్రం వేసిందో గాని, ఎప్పుడూ అలా దాని వెనకాలే తిరుగుతూ ఉంటాడు. నేమా ఉన్నాను, నెలకోసారి కనిపించే మొగుడ్తో కాపరం చేస్తూ" అంది ఉత్పల.

"పదేలే! రోలెళ్ళి మద్దెలతో చెప్పిందిట. పాటి ట్రిక్కు మనకి తెలియలేదు. ఎన్ని సంఘాలు పెడితేనేం, ఎన్ని ఉపన్యాసాలు దంచితేనేం, మొగుణ్ని కొంగుకి కట్టుకోవడం తెలీక పోయిన తరువాత"—వాణీదేవి వాత.

"కరెక్టోయ్ వాణీ! సమ్ ట్రిక్ యీజ్ దేర్ విత్ హర్! ఐ విష్ ఐనో యిట్"—గజలక్ష్మి జగాలోచన.

"ఓహోహో ఆ ఆలోచనల్లో ఉన్నావా గజలక్ష్మి తల్లీ! ఆ మోటు బండ ఏదో మకర బంధం చెపుతుంది. ఆ బంధం వేసి మీ ఆయన్ని నువు పట్టుకునే టప్పటికి ఈ భూమికీ, నీకూ బంధం తీరిపోతుంది"